The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper
for H.E.H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DN: Thursday 11-7-1935

౧౦౩౭౦౫ ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సంపుటము ౧౦ | సంచిక ౧౯ | త్రూపుబజారు, హైదరాబాదు (దక్కన్) | శ్రీ యువనామ సం॥ ఆషాఢ శు॥ ౧౦ గురువారము ౭—౧౦—౧౩౪౪ ఫ. | సం॥ చందా ౬ రూపాయలు

చెన్నపురి ఆంధ్రులదా? అరవలదా?

చెన్నపురి నిర్మాణము ఆంధ్రులదేనని చరిత్ర చెప్పుచున్నది. ఆంధ్రపద్మనాయక రాజవంశమునకు చెందిన దామెర అయ్యప్పనృపతి తనతండ్రి చెన్నభూపతి పేర ప్రళయకావేరి (పులికాట్) మైలాపురముల మధ్య చెన్నపట్టణమును కట్టించెనని దామెర అంకభూపాలుని ఉషాపరిణయము ఎలుగెత్తి చాటుచున్నది. ఒక్క నిర్మాణ విషయమునకే కాదు నిర్వాహణవిషయమునకూడ చెన్నపురి ఆంధ్రులదే అగుట అట్లు చెప్పరాదని. ౧౬౩౯వ సంవత్సరమున ఇంగ్లీషువాడగు ఫ్రాన్సిస్ డేయొరదిబ్బపై నిలుచుటకుహక్కు సంపాదించినది ఆంధ్రప్రభువగు చంద్రగిరిరాజు. నాటినుండి మూడుశతాబ్దములలో నగరుకాపనకై పెరిగిన చెన్నపురి వర్తకమునందు ప్రభుత్వమునందు ఆంధ్రులు పైచేయిగానే ఉండుచువచ్చిరి. కొని కేవలము సత్యమూర్తిగారి విశ్వాసముంపుతో అరవలపట్టాయి కొన్నది. మాంచెస్టరు గార్డియన్ పత్రికాసంపాదకీయము గానుండి మూడుసంవత్సరములక్రితము కీర్తిశేషులైన సి.పి. స్కాట్ ఒకసారి వచించినట్లు బ్రాంతదేశప్రజాతులన్నిటిలో విశేషముగా గవర్నమెంటు సుపాసనలను ప్రతిష్ఠించినవారు ఆరవవారే. అంటు మదరాసు ప్రభుత్వకార్యాలయములందు అరవలు ప్రారంభమునుండియు సుపాస్థానములను చేపట్టి వారి భాషను కోర్టుభాషగ చేసుకొనిరి. మదరాసువర్తకులలో అధికసంఖ్యాకులు తెలుగువారైనను ఆ తెలుగువారే యుండుటయు సుప్రసిద్ధవిషయమే. కాని తెలుగువారు పెట్టుబడుదమ కోర్టుభాషయగు తరవము నేర్చుకొనవలసినవారైరి. కార్పొరేషనువారు తమతమ పై పుస్తకములను అంధ్రము పై చూపకుండిరి. కాగా మదరాసునందు ఆంధ్రభాషాప్రాబల్యము తగ్గినది. దీనిని సాకుగకొని సత్యమూర్తి చెన్నపురి అరవలదేనను వాదము లేవదీసినాడు. ఆవాదము తనకు స్వార్థమున తాను ఉపయోగించుకొనుచున్నాడు. అనవసరమైన భేదభావమునకు తిరిగిపలుకుబడి అగ్రమముగగల మదరాసు అంగడినపత్రికలున్నవి. ఎసెంబ్లీ ఎన్నికలలో తనకు ఆంధ్రులు కావించిన సాయము మనసునందుంచుకొనవలసిన అవసరము సత్యమూర్తికి లేదు. తాను కాంగ్రెసు వారితో కలిసి పనిచేసినను తనమాట నెగ్గగలదు. సత్యమూర్తి ఇంతటి హీనరంగముగ అవినయము చెప్పువరకు ఆంధ్రులకు ప్రబలప్రచారమైన పలువురు గ్రహింపలేదు. గ్రహించియుండరేని ఎసెంబ్లీఎన్నికలలో ఆతనికొఱకు అందరు ఆంధ్రులు మునుముందుకొని పనిచేయుదురు? రాయలసీమ ఆంధ్రులను పక్కనబెట్టి ఉత్తరసర్కారు ఆంధ్రులనుండి చీలదీసి ఆంధ్రవిశ్వవిద్యాలయమునకు అల్పద్రోహము చేయుచుండెను. కార్పొరేషను కౌన్సిలరు మరొక ఆంధ్రుని తొలగించి ఉద్యోగము లభింపవున్నప్పుడు తనకు వెళ్ళిపోయినటువంటి ఉపన్యాసవాక్యములతో అరవులకు ఆంధ్రులపై ప్రతిఘటనము ఎన్నికలయందు ఆంధ్రులు ప్రతిమాలముగ సత్యమూర్తికి సహాయపడిరి. వీనిని తెలుసుకొని ఎన్నికలందు సత్యమూర్తి కేసు తిరుగుచున్నది. చెన్నపురి ఆంధ్రులదా? అరవలదా?

తత్వమూర్తిగారి సత్యస్వరూపము తెలియవచ్చినదికావున ఆంధ్రులికవారిని దూరమునిచిచూసినట్లు చూచుచు విశేషమగు ఆందోళనజరిపి మదరాసునగరము తమదనియు నిలుపుకొనుటయే గాక! పైమాట కమీషను బహిష్కరణమువాడు తమకాళ్ళపైబడి గుండెలుచీల్చి ఆంధ్రకేసరి నిలువబడెనా? ఉప్పుసత్యాగ్రహసమయమున మదరాసుపేటనిలుపుటకు ఆంధ్రనాయకులు పూనుకొనవలెనా? శాసనసభల పదవులు, మంత్రిపదవులు రానున్నవేమో వారిచెంత నిలువకూడదు. పూనుకొనవారు త్యాగము ఆంధ్రులది — భోగము అరవలదినా? కష్టము ఒకరిది — కడిమి ఒకరిదా? ఆంధ్రుడా! నీకష్టమునకు గలఫలము, నీత్యాగమునకు తగినఖ్యాతి పొందగోరిక గలదా? చెన్నపురిలో నీస్థానము నీవు నిలుపుకొనుము. నీత్యాగమునకు అమిదరాసుగడ్డ దద్దరిల్లినది. నీశౌర్యమునకుగూడ అది దద్దరిల్లునుగాక! చివరకు దినగినటువంటి వాటి చేటుచింకిడీయకుము. ఆంధ్రరాష్ట్రమునకు ఉత్తరపురాసము ఉత్కలమువు తెంపుకొనిపోయినారు; పశ్చిమపుకొనరాయుటకు కర్ణాటకులు ప్రయత్నించుచున్నారు. దక్షిణపుకోస ఆయూపరవులు సవాస్వరముల ఆరవాష్ట్రమునకు విశేషభాగము వెడుచున్నది సుందరమైమగ నొగరము పన్నిరపురాసమున కత్తిఱుకొని పోవ సత్యమూర్తి సాధనచేయుచున్నాడు. ఈసాధనకు ప్రతిసాధన చేసి నీరాజకీయము కోల్పోకుండ జాతిగౌరవము నిలబెట్టవలసియున్నది.

(ఆంధ్రపత్రిక)

రాయలసీమ క్షామము; మద్రాసు కార్పొరేషను విరాళము

రాయలసీమలో క్షామదేవత ఘోరవిహారము గావించుచున్నది. ఒక్క అనంతపురమండలమునందే ప్రభుత్వమువారి రిలీఫ్ వర్కుల యందు లక్షమందికిపయిగా పనిచేయుచున్నారు. ఆమొత్తమునకు మండలమునందే ప్రభుత్వమువారు నెలకు రెండులక్షల రూపాయలను వెచ్చింపవలసివచ్చుచున్నది. ఈ భయంకర కొద్దిపాటి ఆధారము పడిన వారికోసమే అది రిలీఫ్ వర్కులలో పనిచేయుచున్న కొందరికే వృత్తిసాయము సైతము అందించుటకు చాలియుండలేదు ఇటువంటి పరిస్థితులలో ఉచ్చటి కొంతబాధలను విశేషముగ సానుభూతితో పరిశీలించుట సహజము. మదరాసు కార్పొరేషనువారు రాయలసీమ క్షామనివారణకుగాను మూడువేల రూపాయల విరాళమిచ్చుటకు తీర్మానించిరి. కార్పొరేషను సభలో యీతీర్మానము తెచ్చినప్పుడు నెగ్గించిన ఆంధ్రసభ్యులకు, గట్టిమద్దతుచ్చిన శ్రీ నాయుడుగారికి మేము అభినందించుచున్నాము. ఈతీర్మానమును ప్రతిఘటించిన కార్పొరేషను సభ్యులలో కొందరు ఆంధ్రులుకూడ ఉండియుండుట శోచనీయము. ఆంధ్రదేశమున లోగడనే కొన్ని మునిసిపాలిటీలును, కొన్ని జిల్లాబోర్డులును రాయలసీమ క్షామ నివారణనిధికి యథోచితముగ సాయపడియున్నవి. కొంచెమున్న మునిసిపాలిటీలును, జిల్లాబోర్డులును సాధ్యమగునంతత్వరలో క్షామపీడిత బాధితులకు ధనసాహాయ్యము గావింతురు గాక.

(ఆంధ్రభూమి)

ఆస్ట్రియాకు తిరిగి ప్రాచీనరాజులు

ఆస్ట్రియాలో ప్రవేశించుటకు హాప్సుబర్గు వంశపు అంతఃపురకోలగించి వారి ఆస్తులను తిరిగి ఇచ్చివేయగోరుచున్న బిల్లు ఆస్ట్రియా సెనేటు కౌన్సిలువారిచే ఆమోదింపబడినది. ఆస్ట్రియా వాసులు [illegible] ద్యోగి ఆర్చిడ్యూకు ఆట్టోను దర్శించి సంప్రతించిరి.

మతముల బిల్లు విసర్జన

శాసనసభ సెలెక్టు కమిటీ తీర్మానము

మద్రాసు శాసనసభ సెలెక్టుకమిటీ జూలై ౭వ తేదీ నాడు మతములబిల్లును చర్చించినప్పుడు ఈ బిల్లు మూలసూత్రముల సూత్రములనుబట్టి బిల్లును రద్దు చేయవలెనని శాసనసభవారికి సిఫారసుచేయుటకు సర్ ఏ.పి. పాత్రోగారు ప్రతిపాదించిన తీర్మానము కొద్ది మెజారిటీతో నెగ్గెను.

ఈబిల్లుమీద హిందూమతధర్మాదాయముల బోర్డువారి అభిప్రాయము కోరుటకై చర్చను వాయిదావేయవలెనను ప్రతిపాదన వీగిపోయెను.

ఈబిల్లుమతముల ఆదాయవ్యయములపై ప్రభుత్వమువారికి అధికారము నేర్పరచుటకు ఉద్దేశింపబడినది. దీనివిషయమై బొబ్బిలి మహారాణిగారు ప్రతికూలాభిప్రాయమును మదరాసు ప్రభుత్వమువారికి తంతిద్వారా పంపియుండిరి.

ఇంగ్లీషురాణి విడాకుల అభియోగము

గ్రీసుదేశపు రాజ్యాధిపత్యమునుగోల్పోయిన జార్జిరాజు ప్రస్తుతము లండనునగరమున నివసించుచున్నాడు. ఆయన భార్యయగు ఎలిజబెతురాణి, రుమేనియాదేశాధిపతియగు కారోల్ రాజుసోదరి. ఆమె రుమేనియాలో కాలక్షేపము చేయుచున్నది. ఇప్పుడీ ఎలిజబెతురాణి, గ్రీసుజార్జిరాజు తన్ను త్యజించెనని, విడాకులు పొందగోరుచు రుమేనియా ముఖ్యపట్టణము బుకారెస్టునగరమందలి వివాహవిషయిక న్యాయస్థానమున అభియోగమును దాఖలుచేసినది.

అభియోగము అగస్టునెలలో విచారణకు రానున్నదనియు, అనాటికి జార్జిరాజుకోర్టుకు హాజరుకావలెనని తెలియజేయు కోర్టుసమనులు అఫీషియల్ గెజెటులో ప్రకటింపబడెను; రుమేనియా న్యాయశాసనముల ప్రకారము సమనులు జారీచేయబడెను, కాని ప్రతివాది హాజరుకాకపోయినప్పటికిని విచారణ సాగింపబడును.

(ప్రజామిత్ర)

వియోగ పరితాపము

(బోయినేపల్లి రంగారావు, వటూరు సత్యనారాయణరావు గారలు)

సీ. నీనగుమోము నీ తెలివి నీమృదుభాషణ
నీదుశాంతి వు
న్నానముసూరిలోక సనుచూనను
గాంచుచు సంతసించుచుఁ
జనయిజాము రాజ్యమున కీవొక
భూషణమౌదువంచు స్వాం
తాన దలంచుచుమ్మ పరితాప
పయోనిధి ద్రోసిస్వర్గ లో
కానవసింపనేగితివిగా దయ
నుంతయు లేక పుత్రికా.

సీ. గారాబమున జూచు కడుచిన్న తాతయ్య
నిన్ను బిల్చెడిరమ్మ చిన్నికుఱ్ఱ
జననిపోలిక నిన్ను సాకిన అమ్మనిఁ
వీక్షింపరా జూడవేల తనయ
తమ్ముఁడయటంచునిఁ సమ్మోదమున బిల్చు
సోదరి దెసగాంచరాద పుత్రి
సహపాఠకులు నిన్ను చదువులో బిల్తురు
నిదురించెదవి దేల నీవుగొడుక

గీ. వెలకోవంబు మూపైని వెలచలము
వెలపము విడిచిపెగితి జాలిలేక
స్వర్గమున తల్లిజేరగా స్వాంతమందు
ఊహపొడమనెపోయితే మోహనాంగ.

ఉ. పూవులలోన బెట్టిడిను
శోభనసల్ప మెలల్కనై నసిఁ
పూవులగుత్తి గొట్టుదుమె
పోయితివే మమువిడినిర్దయఁ
రావదియేల పిల్వగను
రమ్యగుణాకర సీతరామ రా
యాదిసు కర్త స్వర్గపు ప్ర
యాణము సల్పితె పుత్రరత్నమా.

మ. ముదిమిఁ జెందుకతాన బుద్ధిచెడి
మూర్ఖత్వమే డెందనో
మదమో వేలుపు పెద్దవంచువిధికిఁ
మాత్సర్యమో తెలియరో
ముదుకల్ అంగవిహీనులాదులను స
మ్మోదంబుతో ద్రుంపకే
పదివర్షంబుల ముద్దుబాలుని కటా
వంతానగొంపోవునే.

పుత్రనీతి

(భవానీసింగ్ ఠాకూరుగారు)

గీ. గురువు చేవిన్న మంత్రంబు గోప్యముగను
మనము ననుదాచినట్లు నామాటలెల్ల
దాచియువ్విధిసదువుము దావకున్న
జెడుదు చెడగొట్టెదవు నీదు చెలుల పుత్ర

గీ. చెట్లు, పశు, పక్షి, ద్రవ్యముఁ బుట్ట, తెట్ట
ధాత్రి పురుషు, శుక్లపక్షసుధాకరుండు
దినదినంబభివృద్ధియై దేశసేవ
జేయుచున్నారు నీవట్లు జేయు; పుత్ర.

గీ. ప్రేమతో శౌరిగురుని బెంచె; నతడు
మాధవుండెక్కి తిరిగి విమానమయ్యె;
నీవిటుల చిన్నతమ్ముని నేర్పుతోడ
జేరగాదీసి సౌఖ్యంబు బొందు పుత్ర.

గీ. రాముడడవికి నేగి నీరములు ద్రావి
కవుల ప్రేమించి వారిచే కార్యసిద్ధి
గాంచె, నీవట్లె చిన్నల గౌరవించి
కార్యసిద్ధిని దప్పక గాంచు పుత్ర.

గీ. నీరమునరించ బాలతో స్నేహితంబు
క్షీరమొనగెను దనరూపు నీరములకు,
నీవునిట్లులె సజ్జన స్నేహమాని
గౌరవంబును జెందుదు గాత పుత్ర.

గీ. క్షీరములు మెచ్చి తనలోని నీరములను
విధి కెక్కించి తన వెల వెలయజేసె;
గాన నీవట్లె చిన్నలగాంచి వారి
వృద్ధిజేయుచు దేశాభివృద్ధి పుత్ర.

గీ. క్షీరముల ప్రేమజూచి యానీరములను
హితునితో నగ్ని తప్పకై వెతలు జెంద
నీవుగూడ నీమిత్రుని కావరించు
కష్టములయందు గొనుము భాగంబు పుత్ర

గీ. క్షీరభాండంబు పొయిమీద జేర్చి క్రింద
మంటబెట్టిన నీరంబు మైత్రికొరకు
ప్రాణములు ధారబోసె; నీప్రాణమట్టులె
గోలుపోవుము మిత్రుని కొరకు పుత్ర.

గీ. హితుడు తెవకయి ప్రాణమర్పించెననుచు
క్షీరములు పొంగి నగ్నిలో జేటుగూర్చ;
నీవు నటులాదరమున నీ నేస్తులకును
హితముగావింపగా జాడు మెందు పుత్ర.

గీ. కరలిపోరలి పొంగునపుచ్చు క్షీరములకు
నీరములజల్ల శాంతించి నగమునట్లు;
హితుని మైత్రి నవేళల నెడయకుండ
గలసిమెలసి మెలగ మేలు గలుగు పుత్ర.

చిన్నపల్లె

(కవికొండల వెంకటరావుగారు)

మున్నదిచిన్నపల్లె ! మతిపోల్చిన
నిప్పుడు చిన్నపల్లెయే
ఉన్నదిలేదటన్న పలుకొక్క
మనుష్యులు చెప్పినట్టి ద
ట్యున్న తసృష్టియప్పుడెటు
లొప్పినదో యిపుడట్టియొప్పరా
రొన్నవమాధవుండు పిక
నాదముతో ప్రబలియేడుగన్పడఁ.

ఆకురాల్చు చెట్లులు చిగురాకు బోయు
దక్షిణానిలములు క్రొత్తదగులు మేన
ప్రబలియలతివస్తువు నవనవరుచిదాల్చు
చిన్నిపల్లియ సృష్టి మోచెడినుపృష్టి
సాలుసాలున నవ్య వసంతుడదర.
ఒక్కడికిపోవ భూమిని జొక్కరహిని
వింతపరిమళములుగోల్పు; పిట్టకొరలి
కూయునొకరొబ్బ; పూవులు పూయుగంచ
శాంతిమున్నెట్టులున్నదో యంతెయిపుడు.

మృగశిర

(కె. వి. చారిగారు)

చల్లనిమృగశిర
మెల్లనవచ్చితివా
దీవనలొందితివా; 1
భుగభుగమంటల
వడ తెడుగాడ్పుల
జలజల చినుకులతో
చల్లగజేసితివా
దీవనలొందితివా. 2
మృదుల జీవాములు
శుష్కించకమునుపే
ఉగ్రతాపమున కృంగకమునుపే
మెల్లమెల్లగను
చల్లనితల్లివి
దరిజేరితివా
దీవనలొందితివా. 3
తొలకరివానలతో
తటపట చినుకులతో
ముదమునుగూర్చెదు
ముద్దుల ప్రకృతితో
నమములాలించితివా
దీవనలొందితివా. 4

గుంటూరుజిల్లా రైతుమహాసభ

గుంటూరుజిల్లా రైతుమహాసభ శ్రీ రామలింగేశ్వర ... కృష్ణయ్య చౌదరి యం. యల్. సి. గారి అధ్యక్షతక్రింద తెనాలి సౌందర్యనాటకశాలయందు జూలయి ... తేదీలయందు జరుగును.

ఈ సభలో రైతులకు సంబంధించిన అనేకముఖ్య విషయములు చర్చింపబడును, రైతుల ... కష్టములను ... చేయుటకు కార్యక్రమమును ... అనేక విషయములు సభలో చర్చింపబడును.

జాబులు

గొల్లలు యాదవులు

— పోలం వీరమల్లయ్య యాదవగారు

యాదవవంశీయులు కాలక్రమంబున పూర్వప్రసిద్ధిత మహాభాగాంతరసోపానముల నుండి [illegible] క్రిందికిదిగి [illegible] వచ్చియున్నారు. కలియుగారంభం [illegible] అహింసాతత్త్వమును తెలిపిన కరుణాస్వరూపుడగు బుద్ధభగవానుని వాగమృతంబునకు జిక్కి యాదవులు [illegible] హైందవలోకము, [illegible], ప్రతిష్ఠలై వేదవిహితకర్మదూరులై యుండుట జగత్ప్రసిద్ధము. తరువాత శంకర, రామానుజ, మధ్వ, బసవాదిమహానీయులు వెలసి జనులకు తమతమ మతముల యుత్కృష్టతను బోధించి శిష్యులుగ జేసి జనులను భిన్నభిన్న మతావలంబకులుగ జేసిరి. అదిని బౌద్ధజైన మతంబుల నవలంబించినవారు [illegible] వేదకర్మబాహ్యులగుటచేతను, నాటి [illegible] పాలకుల వైదిక మతస్థులగుటచే, [illegible] బౌద్ధజైనమతావలంబకుల నెల్ల శూద్రులుగా బరిగణించియున్నారు.

రాజపుత్రస్థానమందలి రాజపుత్రులు ఉపనయనాదికర్మలు లేకపోయినను శూద్రులుగా పరిగణింపబడక క్షత్రియులుగ పిలువబడుచున్నట్టులును, మరియు ఛత్రపతులు, బొందిలీలు మొదలైనవారికి జన్నదములున్నను వైదికకర్మబాహ్యులైయుండుటయు గన్పట్టుచున్నది. దీనివలన జైనబౌద్ధమతావలంబకులలో కొన్ని కుటుంబములలో కొందరు వైదికమతావలంబకులై వేదవిహితకర్మాచరణులుగా నున్నట్లు గన్పట్టెడి. ఒక కుటుంబములోనే కర్మాసక్తులును కర్మరహితులును గూడ నున్నారనుటలో నతిశయోక్తి లేదు. ఏహేతువులబట్టి యాయాదవులుగూడ బౌద్ధధర్మావలంబకులై కర్మరహితులగుటచే [illegible] వైదికమతావలంబకులగు [illegible] అగ్రవర్ణములవారు వీరిని పంచములుగ పరిగణించిరని యూహించుట కవకాశము. కాలక్రమమున నట్టి విపరీతావస్థనొందియున్న యాదవసోదరులు తిరిగి తమ పూర్వస్థితినొందదలంచుట విపరీతము కాజాలదు.

యదువంశోద్భవులగు గొల్లలు ప్రసిద్ధమును తమజాత్యున్నతికై పాటుపడుట తమ పవిత్రక్షాత్త్రమును వెల్లడించుకొనుట వారి విధ్యుక్తధర్మము. కావుననే యదువంశీయులగు నిజక్షత్రియులు తాము పూర్వప్రసిద్ధయదువంశక్షత్రియోద్భవులమని యశేషహిందూలోకమునకు తెలియగుటకై తమనామముచివర ,,యాదవ'' యను జాతివాచకమగు పదమును ధరించుచున్నారు.

"పానుగంటి కవి"

[illegible] నాడు వెలువడిన ప్రబుద్ధాంధ్రపుటలలో [illegible] వ్యాఖ్యానములలో, [illegible] సంపాదకులు వ్రాసిన విమర్శను ఇటీవలనే చదువుట తటస్థించినది. దీనివిషయమై ఒకటి రెండుమాటలు వ్రాయదలచితిని.

నిజానికి నాకుగూడా [illegible] భాషని, భావదీప్తియని యనవారిప్పుడు తెచ్చిపెట్టిన వాఙ్మయమందలి మార్పులు అత్యంతాదరణీయములు. అయినప్పటికిని, [illegible] చేరనివారని కాని, వ్యావహారిక భాషాదూషకులనికాని, గ్రాంథికవాదుల ద్వేషమమాత్రము లేనివాళ్లలో నేనొకడిని.

ఈభాషావాదములలో అతివాదులు కొందరుగలరు. [illegible] భావము లే యుక్తమనియు లని వాదించుటయే గాక, గ్రాంథికభాషారచయితుల నెదో సందర్భము కలిగించుకొని నిందించుట యేవీరి యుద్యమముగ [illegible] నున్నదో లేదో కాని ఇటీవల నాకును మరియొక [illegible] అతివాదశిఖామణికిని జరిగిన వాఙ్మయచర్చలో [illegible] సంగతి నొకదానిని మాత్రము వ్రాయదలచినాను. అతనికి, రామాయణమంతా చదివి [illegible] ఏదో సంబంధమున్నట్లును భారతమంతా చదువనిజనువారి శ్రీకృష్ణునికిని ద్రౌపదికిని ఏలాంటిదో ఏదో సంబంధమున్నట్లును అనుమానము కలిగినదట! ఇంత [illegible] విమర్శనమేమున్నది!' ఇంతవిందమాపుల [illegible] గ్రాంథికభాషా పక్షపాతులనే!

[illegible], యిదంతా [illegible] మన ప్రబుద్ధాంధ్ర సంపాదకులు, పానుగంటికవి [illegible] నాయము.

నేటికాలపు కవులలో [illegible] ప్రబంధకవులకు [illegible] భావకవులలో చేరనివారును శ్రీపానుగంటికవిగారి భాషావేం అద్వితీయమైనది. వీరు మహాకవి [illegible] రంగకులు. సంస్కృతాంధ్రములయందు ఖండిత పాండిత్యముగలవారు. ఈయన [illegible] గ్రంథము లేదనుట ఆశ్చర్యపడవలసినది లేదు. వీరికి వారికి [illegible] మంచిపరిచయము కలదు. కొన్ని గ్రంథములు చదివి [illegible] యున్నాయనుకొనుము. వీరి భావనాశక్తి అతిశయము. [illegible] గ్రంథమే [illegible] వీరి రచన [illegible] గంగా

ప్రవాహమే, అనన్యసాధ్యము. ఇక నాటకకర్త. కల్పనాచాతుర్యము వీరికిమించినదేయి మనవంద్రులయందు లేదేలేదని చెప్పక తప్పదు. పద్యరచనలోగూడ [illegible] ఆశుధారాధాటియము చేసినారు. శతావధానము చేసినారు. అను కవితచెప్పినారు. [illegible] శ్లేషకవిత్వమును గూడచెప్పి చూపినారు. ఇటువీరికి [illegible] సామర్థ్యము [illegible]. ఆరోజులలోనే, [illegible] విజయనగరం మహారాజావారు ఆనందగజపతి వీరి [illegible] మెచ్చి, విద్యార్థిగానున్నప్పుడె వీరికి నెలకు ఏబదిరూపాయలనిచ్చున ట్లేర్పాటు గావించి యుండిరట! [illegible] కవిత్వము [illegible]. నాటకములయందు పద్యముల [illegible] యవసరము లేనివారు [illegible] గీతములనో, సీసములనో మాత్రము, పాటలకుగూడ వరవగునట్లు వ్రాయుటయే నాటకములలో [illegible] వ్రాయదలచితిరి. ఇది గ్రహించక [illegible] వీరికిపద్యరచనాసామర్థ్యము తక్కువయనియు, ధారాశుద్ధి లేదనియు తలంచెదరు. ఇదితుదకు [illegible]

ఇక వీరి [illegible] సంపాదించిన హాస్యరసమును [illegible] (Wit & humor) [illegible]. వీరి గ్రంథముల చదివినంతమాత్రమే గాక. వీరి సాన్నిధ్యమున ఎడతెగక కొన్నాళ్ళుండిన వీరిమాటలయందు అప్రయత్నముగనే హాస్యము దొరలుచుండునని విశదమగును, ఇక [illegible] సంపాదకులు సూచించిన దానియందు సత్యము లేకపోలేదు. సాధారణముగ, వీరి [illegible] వీరి [illegible] కండించవలదురో [illegible] వీరి [illegible] బలములగూడ మోటుదనమున [illegible] ను. అదల్లేయుండవలయునేమో! కండ [illegible] లాభము లేకపోవుటయు [illegible] ధర్మమేకదా!

అల్పసమ్మత [illegible] వీరిరచనలు [illegible] కనిపించుచున్నయో [illegible] ఏమయి నా... కూడా... కవులజాబితాలో వీరికీ మంచిస్థానముంది'' అని మన సంపాదకులు సెలవిచ్చియున్నారు. [illegible] ఒకవేళ పానుగంటికవిగారిని వదలి [illegible] వీరి, కవులజాబితా'' ను శరితో [illegible] ప్రారంభంపదలతురో! శ్రీ ''పానుగంటికవి'' జీవితము [illegible] ప్రకటింపబడవచియుంటని గాన, దీని [illegible] ప్రస్తుతము విరమించువాడను.

ఇట్లు
[illegible] వెంకటరమణయ్య

సొంతముగా "తెలుగు హృదయమే"

[illegible] హైదరాబాదు శ్రీ [illegible] నిలయమందు జరిగినసభలో నేను హిందీభాషలో ఉపన్యసించుట తటస్థించినది. దీనియాధారముగ విచారించుచు నాంధ్రభాషావేత్తలుగా కొందరు గొప్ప [illegible] వదీయములేకాక [illegible] విరుద్ధముగ నాక్షేపణలు [illegible] చేయుచున్నారు.

,,ప్రబుద్ధాంధ్ర'' పత్రికాసంపాదకులు ,,తెలుగుహృదయం [illegible]'' అనుశీర్షికలో నేను హిందీభాషోపన్యాసము గావించుట గొప్పయనుచితమని తెల్పుచు నాంధ్రేతరభాషాపాండిత్యముగల తెలుగువారి ప్రవృత్తి ఆంధ్రత్వమునకు ప్రతికూలముగనే యున్నదని నిశ్చయించిరి.

తెలుగువారందరు [illegible] తెలుగుతో మాటలాడుట [illegible] సామాన్యనియమముగ [illegible]. ప్రతివిషయమునకు అపవాదముండునట్లే [illegible] తెలుగుభాషవాడు పరభాషలో నుపన్యసించుట తప్పుగాదను విశేషవిషయమును విస్మరించవలసియున్నది. సామాన్యనియమము [illegible] కొంతవరకు [illegible] అనుగుటస్వభావము అటులే విశేషవిషయము అనిత్యము [illegible] ప్రబలముగుటయు [illegible]!

నేను శుద్ధాంధ్రుడనైనను [illegible] తెలుగు [illegible] దేశముననున్నవాడను [illegible] వృత్తియందుండి వెలియును ప్రౌఢవిద్యాభ్యాసాంధ్రులు [illegible] తెలుగుపంభాషణలో [illegible] యందు [illegible] నే [illegible] యాంధ్రులపహవాసముతో గడచి యుండును. [illegible] ప్రవేశించి [illegible] తెలుగుమాటలాడు సౌకర్యము [illegible]. ప్రబుద్ధాంధ్రసంపాదకులవంటివారికి [illegible] నేను నా [illegible] ,,పెండ్లము'' తో తెలుగు మాటలాడు సౌభాగ్యము [illegible] తెలుగున [illegible] తెలుగుసంభాషణము [illegible] తెలుగు

నుపన్యసించుట గొప్పకొందరెత్తి [illegible]. హైదరాబాదు సభలు, [illegible] సాహిత్యమునకు [illegible] తెలుగువారున్నను [illegible] తెలుగు [illegible] హైదరాబాదు [illegible] హిందీభాషలోనన్ను బలుకరించుచున్నారు. హైదరాబాదు [illegible] సభలలో [illegible] హిందీ భాషోపన్యాసము [illegible] నిలయములోని [illegible] వచ్చియుండిరి. [illegible] ,,ఉపన్యాసము హిందీభాషలో గావలయును'' అని అధ్యక్షులకు ప్రార్థనచంపికొనెను.

వీరు [illegible] కారణ [illegible] బట్టి నేను హిందీలో నుపన్యసించితిని. అంతియకాని వ్యామోహముచేతగాని పాండిత్యప్రకటనార్థమయికాని హిందీభాషలో చెప్పలేదు. ఉపన్యాసారంభమున [illegible] తెలుగులోనే చెప్పను. [illegible] ఆంధ్ర సంభాషణ [illegible] నివేదించుటయేగాక [illegible] ,,తెలుగు హిందీల పోటీలో [illegible] ఆంధ్రుడనగుటే [illegible] హిందీలో నుపన్యసించవలసి [illegible] నివేదించియుంటిని. ఇట్టిసందర్భమున [illegible] హిందీభాషోపన్యాసము [illegible] ఎంతమాత్రము అనుచితము గాదు.

పరప్రాంతమున నివసించినంతమాత్రమున మాతృభాషను మరచిపోవుట సంభవించదు [illegible] పరదేశమునకే [illegible]. పరభాషావ్యవహారము [illegible] స్వదేశము [illegible] పోవునది [illegible]. ఆంధ్రదేశపు [illegible] మాపల్లి [illegible] శ్రీ గంగాధరశాస్త్రి ప్రముఖులు [illegible] తెలుగువ్యవహారము [illegible]. అయినను వారి తెలుగుభాష [illegible] సంకరము లేదు. విదేశముల నుండి చదివివచ్చిన ఆంధ్రవిద్యార్థులే [illegible] తెలుగు మాటలాడజాలకున్నారు [illegible] ఉపగత్తున్నది.

పూర్వకాలమున నాంధ్రమున పాండిత్యము కవిత్వము [illegible] ఉండుటయు [illegible] వారి నుండి [illegible] యాంధ్రవాఙ్మయమున [illegible] ప్రకటమయినది. నేను [illegible] కొందరు [illegible] ఆంధ్రభాషాసాహిత్య కవిత్వములు [illegible] యుపన్యసించితిని. ఆంధ్రభాషనుగూర్చి [illegible] ఏ రసచర్చలనుగాని [illegible] ఆంధ్రమున కొన్ని వందల గద్యపద్యగ్రంథములు వ్రాసినాడను. [illegible] మొదటి గ్రంథము ఆంధ్రమునందే ప్రకటించితిని. ఆంధ్రమునందును [illegible] యాంధ్రగ్రంథములు [illegible] ముద్రితములైనవి. నేను స్థాపించిన ,,[illegible] భవన'' గ్రంథాలయము [illegible] ఆంధ్రగ్రంథములకు [illegible]. [illegible] దూరముడిన [illegible] మాతృభాషాభిమానము [illegible] స్వాతంత్ర్యము [illegible] పరదేశమునుండియు మాతృభాష [illegible].

[illegible] ,,ఆంధ్రత్వమాంధ్రభాషా చ [illegible]'' [illegible] ,,సొంతముగా తెలుగు హృదయమే'' అని చెప్పుటలో [illegible] ,,తెలుగుహృదయం [illegible]'' [illegible] ప్రబుద్ధాంధ్రులు [illegible].

[illegible] మాతృభాషాభిమానముగల మహాత్ములు [illegible] హిందీభాషాపండితులు నేను [illegible] సభలలో పరభాషతో ప్రసంగించిన సమాచారము [illegible] మాతృభాషాభిమానము లేదనుట [illegible] నేను ఆట్టిపరిస్థితులలో ఆంధ్రేతరభాషతో నుపన్యసించితినేకాని, పండితధర్మమునకు ప్రపంచ [illegible] దూరముగ [illegible] ప్రచారము [illegible] లేదు.

[illegible] నేదోకొంత యాందోళనము [illegible] యర్థవాదములుగా నిశ్చయించుట తప్పు చేయుమార్గముగవ్వటను

నాయాంధ్రత్వవిషయమున ప్రబుద్ధులు విపరీతభావనచేసి [illegible] నాయీప్రార్థన [illegible].

[illegible] } [illegible] వీరభద్రశర్మ

[illegible] సోమవారము }

(దీని ప్రబుద్ధాంధ్ర సంపాదకులు తమపత్రికలో [illegible] [illegible] గాక.)

ప్రకటించెదరు [illegible]

జిల్లాల వార్తలు

వైరా ప్రాజెక్టు నిటికరవు

భారీ సంగున నష్టపోయిన రైతుల భయము

వైరా ౧౫-౭-౪౪

ఖమ్మంమెట్టు తాలూకాలో వేలరూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన పెద్దదైన వైరా ప్రాజెక్టులో నీరులేదని ఇంతవరకు నీరుకొరకు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికి వర్షములు పడకపోయినచో ఈ సంవత్సరము ఎండిపోవుననియు, ఇంతపెద్ద చెరువులో నీరులేకపోవుటవలన భారీ సంవత్సరములో కరువు వచ్చునని ప్రజలు దిగులుపడుచున్నారు. సకాలములో వర్షములు పడుటలో హెచ్చుతగ్గుల ఫలితములో హెచ్చుతగ్గులనుగనుక, ఏమైనను ఈ సంవత్సరము తగిన సహాయమొసంగుటకు ప్రభుత్వము నీటి నిలువచేసిన బాగుండునని ప్రభువుగారిని ప్రార్థించుచున్నాము.

ఒక రైతు.

మంచి ప్రత్తి పంటకై వ్యవసాయ శాఖవారి ఆలోచనలు

అలంపూరు తాలూకా వార్తలు

క్యాతూరులో హరిజన పాఠశాల

ఈ తాలూకాలోని క్యాతూరు గ్రామములో సుమారు ౪౦౦ మంది హరిజనులు కలరు. వీరందరు కలిసి ఒక పాఠశాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ గ్రామములో సనాతనులు విశేషము. బ్రాహ్మణులు కోమట్లు వీరిని ఆదరించుటలేదు. వీరికి విద్యాభివృద్ధి కలుగవలసిన హైజాతివారికి సహాయముగా వుండవలెను. శ్రద్ధగా విలేకరి పోత్సహించవలెను. ఈ గ్రామములో సర్కారుబడి కూడా లేనందున హరిజనులు బాధపడుచున్నారు. వీరికి తమలో తాము చందాలు వేసుకొని ఒక క్రిస్టియన్ ఉపాధ్యాయుని బడిపంతులుగా ఏర్పాటు చేసుకొనవలసివచ్చెను. ఆతనికి జీతము పెట్టి నాయకులు నెలకు ఇచ్చుచున్నారని వినికిడి. ప్రభుత్వ విద్యాశాఖవారికి వారి సహాయము అందుగుట వీరికి తెలియదు. ప్రభుత్వము వారే సహాయమిచ్చిన యీ నోరులేని, కూడు గుడ్డలేని బీదజనులు వృద్ధికివత్తురు.

వ్యవసాయశాఖవారితో ఆలోచన

వ్యవసాయశాఖనుండి ఒక ఆజ్ఞ వచ్చినది. తాలూకాలో ముఖ్యమైన ధనికులు ౧౦ మందిని ఆహ్వానించి, అలంపూరికి వచ్చి ఆ సభలో మాటాడునట్లు ఆజ్ఞయిచ్చినారు. ఈ ఆజ్ఞలో అలంపూరు తాలూకాలో యీ మాదిరి తగినట్లుగా ప్రత్తి పండవలెనని ముందునో సహాయమిచ్చుటకై యీ ౧౦ మంది పెద్దలు కోరబడినారు. పర్యవసానము మేమా మందు వ్రాయగలను.

అలంపూరు దేవస్థాన విచారణ

జిల్లా తాల్లుక్దారుగారు క్రొత్తగా వచ్చినవారు, బాలసౌమ్య స్వభావులు. వారు అలంపూరుకువచ్చి, సదిమందిని పిలిచి, దేవస్థానము పరీక్షించి, కింద సంఘమునుండి భగోటాయేమున్నదో విచారించి, ప్రకృతము పూజారి యెవరో, ఏర్పాట్లు ఏటివో, జోగులమ్మ, కుమారస్వామి ఆలయపు ఏర్పాట్లేవో, ఇవన్నియు వివరముగా విచారణచేసినారు. అనాదిగా తంబలివారు దేవాలయపూజారులు. అఖరిమాస్టారు చనిపోయి మూడేండ్లయినది. అతని తమ్ముడు అలంపూరు వదలిపోయి రొప్పుటనో కర్నూలు జిల్లాలో బంధువులవద్ద యున్నాడట. కాని తాల్లుక్దారుగారు వద్ద కబురు పంపినారో తెల్పలేదు. వారు దేవాలయము వదులుకొని మరొకచోట ఏర్పాట్లు చేయుటకు స్వయముగా ఏర్పడిన కమిటీలు, కుమారస్వామిగారి ఏర్పాటు చేసిపోయినను కమిటీలు సరిగాపని చేయవందున, క్రొత్త కమిటీని వెంటనే, ౧౦ మందినిగలవానిని స్థానికులతో మూడు నెలలుగా ఏర్పాటు చేసిపోయినారు. అందు రాఘవేంద్రరావుగారు సెక్రటరీగాను, కృష్ణశర్మగారు ముంతజమాను గాను యితరులు మెంబరులుగాను ఏర్పాటు అయినారని వినుచున్నాము. అందులో ప్రాతకమిటీలోనివారు ఒకటి రెండు మెంబర్లు మాత్రమే.

కల్లు త్రాగువారల నష్టం

కల్లుపోయువానిపై అలుక

ఒక్క గ్రామములో ౧౦౦ దినములలో ౧౨౦౦౦ ల నష్టము

[ఒక విలేఖరి]

బచ్చన్నపేట: ౮-౭-౧౩౫౪:—

కాలస్థితి

ఈ గ్రామమునందును, మరియుచుట్టు ప్రాంతగ్రామములందును నేటికి ౩౮ దినములనుండి ముసురు సాగరముగా కురియుచున్నది. వర్షము స్వల్పముగా కురిసినను విత్తనములు సకాలమునకు చల్లపడుచున్నవి. తటాకములలో మాత్రము నీరువచ్చుట యింతవరకు వ్రాయవల్సినది కాదు. ఇచటికి ౧౦—౧౨ మైళ్ళ దూరములోనుండు చేర్యాల, మద్దూరు ప్రాంతములలో చెరువులలోకి కొంతవరకు నీరువచ్చియున్నట్లు తెలియుచున్నది. పశువులకు మేత యింతవరకు అసంపూర్తిగానే దొరకుచున్నది.

భూమి వేలము

ఇంతకులోగా కరిసంపుటమునందు ఈ గ్రామమునందు జాగీరుదార్ గారి పేరనుండు తరీ నేలను వేలము మాని, ఆదిపూర్వపు బీదరైతులకు యిచ్చెదరని తెల్పబడెను. జకరీ నేలవారి వారి పేర పట్టాలు పరచుటకు ఆజ్ఞ అయినందున, పట్టాలు చేయుటకు యిప్పుడు షివిల్ మీర్ అహమదు అలీ, జాగీర్ నాయబు గారు సన్నద్ధులై చురుకుగా పనిచేయుచున్నారు.

తాబీకిస్తు

జనగామ తాలూకాలో జేరిన చినరామచర్ల మొదలగు గ్రామములలో కిస్తులుగడచిపోయినందున గిర్దావర్ నీగేదారు లెక్కించి బీదరైతుల పెంపకము వారివద్ద పన్నులు వసూలుచేయుచున్నారు. పన్నులు చెల్లని వారినుండి పశువులు మొదలుగాగల యితర వస్తువులను జప్తుచేసి వేలము చేయుచున్నారు. కొందరు కొన్ని అక్రమములు జరిగినట్లు తగిలియున్నదనికూడ తెలియుచున్నది.

రాకపోకలు

౮-౭-౪౪ తేదీలలో జనగామకు అలీజనాబు నవాబ్ బేదారు సాహెబ్ (మొదటి), నల్లగొండనుండి మండలాధిపతి మొదలుగాగలవారు యేతెంచి, ఆ దివసము విడిదిచేసి, తిరిగి తమ తమ అధికారస్థానములకు వెళ్ళియున్నారు. వివరములు పరిపూర్ణముగా తెలియవచ్చుటలేదు.

క్వెట్టా భూకంప సహాయపు వసూళ్లు

ఇచటి గ్రామాధికారులు సర్కారు ఉద్యోగులు మొదలగువారి నుండి చందాల ప్రోగుచేయుటకై ప్రయత్నములు చేయుచున్నారు.

కల్లు త్రాగువారి నష్టం

ఈ గ్రామమున పరగ్రామవాసియగు కొన్ని యేముల నరసింహా అను గౌడు త్రాగువారలను కొన్ని నుడువని వాక్యములు పల్కెను. ఇందుకై గ్రామస్థులు, సంకరజాతి వారల్లమర్య ముపానము చేయుట మంచిదికాదు, ఎవరుపానము చేసిన వారు పైగౌడు పల్కిన మాటలకు పాత్రులు కాగలరని ప్రతిజ్ఞబూనియున్నారు. ఎప్పటికయిదే తిరుగా నమ్మియున్నచో జనులెంతో బాగుపడె దరో వ్రాయనలవికాదు ౨-౩ దివసములనుండి ఒకవంద రూపాయలనష్టముఅయినట్లు తెలియుచున్నది.

యీనూతనకమిటీవచ్చులేదట. కానినిజముగా ఆలోచించిన తాల్లుక్దారులోచనబాగున్నది. దేవాలయము లెక్కలు బాకీబితాగా ఏర్పాటుచేయించి, వ్రాయించి, తనకీ చేసినట్లన్ని యులక్షణముగా జరుగును. కాని మెంబర్లవిషయములో అనేకులకు అసంతృప్తిగా నున్నదని వినుచున్నాము.

కల్లోలవాహినిపై వంతెన ప్రారంభోత్సవము

(స్వకీయ విలేఖరి)

మంథెన; ౨౫-౬-౧౩౪౪

ప్రొఫెసర్ దొరగారిద్వారా

ఈ గ్రామమునకు ౨౩-౬-౪౪ నాడు శ్రీ ప్రొఫెసర్ దొరగారు దారావచ్చిరి. స్థానిక తహసీల్దారుగారు వారికిస్వాగత మిచ్చిరి. దొరవారి వెంబడి వరంగల్ సూబేదారుగారుకూడనుండిరి.

మంథెన గ్రామమునకును పైడిగడ్డ మరియు పెంట్లపురకొద్దునకును నడుమ కల్లోలవాహిని యుండుటచే వర్షాకాలమున రాకపోకలకిబ్బంది కలుగుచుండెడిది. కావున దానిపైన నొక "కాజ్‌వే" నిర్మించుటకు ౨౫౦౦౦ రూప్యములు అంగీకరింపబడియుండెను. ఇప్పుడాపని పూర్తియయినది. "కాజ్‌వే" ఇంకను రాకపోకలకు తెఱువబడనందున శ్రీ ప్రొఫెసర్ దొరగారు దానిని తెఱచుటకు కోరబడిరి. కొద్దిగా వర్షము కురియుచున్నను, దొరగారు ఆచోటును చేరిరి. ఆసందర్భమున "కాజ్‌వే" నిర్మాణమునుగురించిన రిపోర్టు చదువబడెను. దొరగారు "I declare this to be open" (అనగా తెఱచినటు సూచన) అని సెలవిచ్చినతరువాత ఎప్పటివలెనే అబండిపై తహసీలుకచ్చేరికి వెళ్లిరి. తహసీలుకార్యాలయము పరిశీలన మొనరించినపిమ్మట సుమారు ౨-౩౦ గంటలకు ఇక్కడి మాధ్యమిక పాఠశాలను దర్శించి సంతసించిరి. పిదప గోదావరి వరకుకూడ వెడలివచ్చిరి. తహసీలులో విందు యొసగబడెనని కూడ తెలియుచున్నది. అకోటి సాయంకాలమే తిరిగిపోయిరి.

సహకారకేంద్ర వరపతిసంఘము

ఇచ్చటనుదరుల్యాంక సుమారు ౧౫౦౦౦ (అయిదువేలరూపాయలతో) నొక భవనము కట్టుటకై తీర్మానింపబడియుండెను. నిర్మాణకార్యము ఆరంభింపబడినది. ఏదినములో దానికి శంకుస్థాపనోత్సవము శ్రీరాగా మేజరయావరలేగాదు. అక్కలు తాలూకదారు జిల్లాకలెక్టరు గారిచే ఒకటవతమసారాదూ డు జరుపబడునని ప్రకటింపబడియు ఏలనో జరుపబడలేదు. ఇప్పుడు ప్రొఫెసర్ దొరగారిచే శంకుస్థాపించెదరని అతిప్రకటింపబడియు, దురదృష్టము మన నాయకులలో జరుపబడలేదు.

కాలమానము

ప్వాగవారి ప్రవేశమైనను ౨౪-౬ అనురాధ వరకు ఇక్కడ వర్షము కురియలేదు. కాని ౨౪-౬ అమరాయులలో భార్గవ నక్షత్రము సుమారు మూడింతులవరకు కురియుటచే వ్యవసాయ పులను ఆరంభమునకు వీలుకలిగినది. ఇప్పటికిని ఆకసము మబ్బులతో నిండియున్నది.

టోలుగేటు పన్ను రెండు అణాల క్రింద రెండు ఎడ్లబండి జప్తు

[౩వ పేజీ తరువాయి]

[౩వ పేజీ తరువాయి]

ఏమైనది?

ఖమ్మం: ౨౫-౬-౪౪

మైత్రికతో గోలకొండపత్రికలో ప్రకటించిన వార్తను మాహృదయాలు ఉప్పొంగిపోయినవి. పనాతనధర్మము నుద్ధరించుటకై తమజ్యోతి పాదపదవికి రాజీనామానిచ్చిన శ్యామసుందర రాజారామారావుగారిబండిని విడిపించుటవలనను, వీరు తీవ్రమైనచర్చ తీసుకొనియెదనని సోత్తులనిలువ జెట్టినట్టువలన మాఅందరికి ప్రాణాలు లేచివచ్చిన వి. రిపుడు మూడోకన్ను తెరచాడుగదరా అనుకున్నాము. మంచిదినాలు వచ్చాయిగదా అనుకున్నాము మంచిదినాలు కాకేమి? సనాతనాచారము నిలుపవలెనుటకు మంత్రిప్రోత్సుగల తమన్యాయపాదపదవికి రాజీనామానిచ్చినప్పుడు మొన్న మొన్న టివరకులేనిపన్నును రద్దుచేయించుటకు ఎందుకు దిక్కుబూనరు? తీరువానికానిది రద్దుకాకపోయిందా? మావకీలుగారు టోలుగేటుపన్ను మాఫీగావదిరనలుకారా? ఎప్పుడో నివదలరు. చివరకు జలాతేరీకేయుదురనినమ్మచున్నాము. ఆ సరకైనచో రైతునోదరులు వీరికంటేని మాటసహాయ్యము చేయుదురనివినుచున్నాము. పర్యవసానమెట్లు తేలునో మాడవలయును. వకీలుగారు గేటువద్దవదలిరాబడినబండి ఎక్కడ ఏమైనది? ఎట్లువచ్చినది? అప్పటినుండి ఇప్పటివరకు ఏమి చర్యజరిగినది? ఇదివివరముగా పత్రికాముఖమున వెల్లడించిన పాఠకులందరు సంతసించెదరని నమ్ముచున్నాము.

ఇట్లు

ఒక ఖమ్మంతాలూకావాసి

వ్యయమును తగ్గించుకొనుటకై ఖైదీల విడుదల

బ్రిటిష్షుయిండియాలోని సంయుక్తపరగణాల రాష్ట్రప్రభుత్వమువారు కొంతమంది ఖైదీలను వారి శిక్షాకాలము పూర్తిగాకముందే విడుదల చేయుటకు ఉత్తరువులనిచ్చినట్లు తెలియుచున్నది. ౧౯౩౮-౩౯ వ సంవత్సరపు ఆదాయవ్యయపట్టికలో వ్యయపులెక్కలో రూ ౩౦౦౦౦ లను తగ్గించుకొనుటకై ప్రభుత్వమువారిట్లుచేయుచున్నారని తలచబడుచున్నది. ౩ నెలలు అంతకుపైనను ఒకసంవత్సరమునకు లోపలను శిక్షవిధించబడినవారును, ౧ సంవత్సరమునకుపైన శిక్షవిధించబడినను ౧౯౩౯ జనవరి ౧ వ తేదీలోగా విడుదలకావలసియుండువారును యీప్రకారముగా ఈజూలై ౧౫ వ తారీఖులోపల వదలిపెట్టబడుదురట.

జర్మనీవివాహములలో క్రైస్తవ సంప్రదాయములుపోవుట

జర్మనీలోనాజీలకు యిప్పటిక్రైస్తవసంప్రదాయములంగిట్టుటలేదు. మతగురువులు హిట్లరుగారియొక్కయు,వారి నాజీఅనుచరులయొక్కయు నిరంకుశాధికారములకు విరుద్ధులుగనుండుటవల్ల, నాజీలు మీామతములేకున్న మానెనని క్రైస్తవమతము యూరపులో వ్యాపించుటకు పూర్వము యేసంప్రదాయములుండెనో ఆసంప్రదాయముల నుక్రమక్రమముగా అవలంబించుచున్నారు. ఇటువంటి సంప్రదాయములననుసరించి ఇటీవలబెర్లిన్ నగరమునకు సమీపమున ఒకఅడవిలో పెండ్లిండ్లు జరిగినవి. ఈపెండ్లిండ్లలో అగ్నిహోత్రముపెట్టుటయు దానిచుట్టును నాట్యమాడుటయు ఉంగరములు మార్చుకొనుటయు జరుగును.

ఎద్దులతో నడిపించబడు యంత్రాలు

బీహారురాష్ట్ర శాసనసభలో సభ్యుడగు యస్ కే.పి.సింహాగారు బీహారుప్రభుత్వ అర్థికసభ్యునికి వ్రాసిన ఒకలేఖలో ఎద్దులతో నడిపించబడు యంత్రములను గ్రామములలోస్థాపించు విషయమై శ్రద్ధతో చిన విధానము ను తెల్పిరి.

ఈవిధానమేమనగా యిప్పుడు వ్యవసాయదారులకు పనిలేనిమాసములలో యీయెద్దులను యెద్దుచేవడిపించి ఆడించుట ఈప్రకారముగా ప్రత్తిపరిశ్రమను వృద్ధిచేయుటకూడ వీలగును. ఈప్రకారము ప్రత్తిపరిశ్రమను అడించుటవలనవచ్చు ఆదాయమునుండి పశువులను బాగుగ పోషించుకొనుటకువీలగును. పశువులు చక్కగా పోషింపబడినప్పుడు వ్యవసాయములో మంచిఫలితము వచ్చును.

గొప్పఅగ్నిప్రమాదము

వాడియాగాలి, [illegible] ౫;

అహోటబాకులో ప్రధానవీధిలో అగ్నిప్రమాదము సంప్రాప్తమై బజారుఅంతాపూర్తిగా కాలిపోయినది. వేకువజాముస ౫ గంటలకు ప్రారంభమై ఉదయము ౧౧గంటలింకా చల్లారలేదు.

రెండువర్తాంగుల చదరపుమేరలోనున్న ఇండియన్ వ్యాపారుల ఇండ్లన్నిపూర్తిగా కాలిపోయినవి. వాడియాగాలికి మూడుమైళ్ల దూరమునందున్న కోలాబాగ్ కంటోన్మెంటు దట్టముంజనభాగ కప్పిందుచున్నది. పోలీసు, మిలిటరీ అధికారులు మంటచల్లార్పుటకు ప్రయత్నించిరి. ఎంతనష్టము కలిగినదని అంచనా వేయుటకు అప్పుడేవీలులేదు. ప్రాణహాని కలిగినటుల తెలియలేదు. చాలమందికి గాయములు తగిలినవి తెలియుచున్నది.

కల్లుత్రాగుచున్నవారు పోలీసులచే పట్టుపడుట

౩౧అక్టోబరు మంగళవారం గౌరీశంకరముతో పది మంది మద్యపానము చేయుచుండిరి పోలీసువారు చూచి ఇట్లు త్రాగుచున్నారని వారిని పట్టుకొనిరట.

యువరాజుగారి రాక

మన యువరాజాగారు యువరాణిగారితోకూడ బొంబాయినుండి ౩౩వ నవంబరు పగలు ౨గంటలకుబయలుదేరి హైద్రాబాదు రక్షమాలకు ౪ గంటలకుచేరగలరు.

క్రిములు తగులకుండ పెంచుట

అనేకరోగములు అనేకవిధక్రిములవల్ల సంభవించునని యిప్పుడువిందము. పాశ్చర్ గారికాలమునుండి యీక్రిములు తగులనప్పుడు ప్రాణులెట్లుబ్రదుకునో కనుగొనుటకై యత్నములుచేయబడుచుండినవి. ఆయత్నములుయిప్పుడు నోటర్ డేమ్ విశ్వవిద్యాలయముయొక్క ప్రొఫెసరగు శేమ్స్ ఆర్కర్ రీసుపటు చేసిన ... చేతలో సఫలమైనవి. జంతువులుపుట్టి బైటపడినతర్వాత వాటికి క్రిములంటుటసంభవము. పుట్టుటయేక్రిములులేని ప్రదేశమునజరిగిన వానికి క్రిములంటవు — అనుయభిప్రాయముతో ఆయన ఒకచూడిపందిని గాలిచొరని ఒకగాజుగొట్టములోనికి ఆపరేషను యంత్రసాధనముతో పిల్లలకనునట్లుచేసెను. ఆపిల్లలకు పాలనుక్రిములనుపోగొట్టిశుద్ధిచేసి ఆహారమునిచ్చుచుండిరి. ఆవిధముగ పెరిగినపిల్లలు చాలచురుకుగానున్నదనియు, చాల ఆరోగ్యముగానున్నవనియు శాస్త్రజ్ఞులు తలచుచున్నారు.

ఆకగడ్డితో ఒకపురోహితునిబొమ్మనుచేసి

ఆకగడ్డితో ఒకపురోహితునిబొమ్మనుచేసి ఆబొమ్మనుహోమముచేసి అందరును సంతోషసూచకముగ కరతాళధ్వనులజేయుదురు. హిట్లరుకు జయజయధ్వనులగొట్టుదురు.

స్థానిక వార్తలు

అంటువ్యాధుల వారపు నివేదిక

౨౯ జూను ౧౯౩౫ శనివారముతో అంతమగు వారము

ప్లేగు:— ఈవారమందు హైదరాబాదునందు గాని, పరిసర గ్రామములందుగాని ప్లేగు లేకుండెను. ఏమందువలనైన ప్లేగుతగిలిన ఎలుకలు దొరకలేదు. బోనులు, ఎరలతో ఎలుకల సంహారము చేయుచున్నారు. ఎలుకలున్న కన్నములను గంధక ధూమముచే పూడ్చినారు.

మశూచి, చిన్నపొంగు జ్వరము:— పెంచలగూడయందు ఈ వ్యాధితగిలిన ఒక మనిషి ఐసొలేషన్ దవాఖానాలో చేరెను.

స్ఫోటకము కలరా:— ఈవారమందు ఈ వ్యాధితగిలినవా రెవ్వరు ఐసొలేషన్ దవాఖానాలో చేరలేదు.

ఇన్ఫ్లుయంజా:— ఈ వ్యాధి తగిలినవాడొకడు గన్‌ఫౌండ్రీ నుండి ఐసొలేషన్ దవాఖానాలో చేరెను. మరి ౫౩ మంది హైదరాబాదులోని వివిధ దవాఖానాలలో చికిత్స పొందిరి.

భూకంపనిధి సహాయమునకైన టకము

౩౧వ తారీఖు రాత్రి విక్టోరియా ప్లేహౌసులో ఆమెచూర్ డ్రామాటిక్ అసోసియేషను వారు భూకంపనిధి సహాయముకై ఇంగ్లీషుభాషలో ఒక నాటకము ప్రదర్శించిరి. మహారాజాబహాదూరు గారు, సరోజిని నాయుడుగారు, రాజాబహాదూరు వెంకటరామారెడ్డి ఓ.బి.ఇ. గారు, కర్నల్ నవాబు తాముదార్ జంగుగారు, మిస్ పద్మజా నాయుడుగారు మొదలగువారు వచ్చిరి.

నాటకము ముగించినపిమ్మట మహారాజాగారికి పూలహారము వేయబడెను. మేజరు నాయుడుగారు అందరికి కృతజ్ఞత తెల్పిరి.

పైటా భూకంపనిధి

రఘువీరధవల్ వెంకయ్యగారు ౫౦౦ రూపాయిలు చెందవలసినవి, ౫౦౦ రూపాయిలకల్లా(?) కలిసినవి వైస్రాయిగారి భూకంపనిధికి పంపిరి.

ముందు ప్లేగు రాకుండుటకై గమనించవలసిన నియమములు

ప్లేగుశాఖవారి ప్రకటన

భగవంతుని కృపవలన హైదరాబాదులో రెండుమాసముల నుండి ప్లేగుయొక్క కేసులు లేవు. పరిసర హైదరాబాదు నుండి ప్లేగుపోయినదని యెంచవచ్చును.

ఇక ముందు ఈ వ్యాధి ప్రబలకుండుటకు ప్లేగుశాఖవారు ప్రజలకు ఈ క్రిందివిధముగా సలహానిచ్చుచున్నారు:—

౧. గృహములను పరిశుభ్రముగ ఉంచవలెను.

౨. తినువస్తువులను చాలాజాగ్రతగా మూసిపెట్టవలయును. మూషికములు ప్రవేశించని పాత్రలలో తినుబండములుంచవలయును.

౩. ఎలుకలను విషపుగోలీలచే చంపవలయును లేదన్న ఎలుకలబోనులలో పట్టవలయును. ఈగోలీలు బోనులు ప్లేగుశాఖనుండి యుచితముగానే ఇయ్యబడుచున్నవి.

౪. గృహములలో ఎలుకలు చచ్చినచో ప్లేగుశాఖవారికి తెలుపవలయును.

౫. బైటనుండి ప్లేగురోగిష్టులు వచ్చిన లేక ఎలుకలుపడినను ప్లేగుశాఖవారికి తెలియజేయవలయును.

౬. ప్రతివాడును టీకాలు తీయించుకొనవలయును, తన భార్యాపిల్లలకుగూడ టీకాలిప్పించవలయును.

మ. ఘ. వ. ప్రభుని రజతోత్సవము

నిజాం రాష్ట్ర ఆదిహిందువులకు రెండు ఘనమైన ఇనాములు

౧. ఆదిహిందువులు సర్వతోముఖముగ వర్ధిల్లుటకు నిజాం రాష్ట్ర "లేబరు డిపార్టుమెంటు"ను తప్పక స్థాపించగలరు.

౨. వెట్టిచాకిరి పూర్తిగ నిషేధించి, జీతమిచ్చి గ్రామచాకిరిచేయించుకొనువట్లును, ఇదివరకిచ్చియున్న ఇనాంభూములు పట్టాక్రిందికి మార్పు చేయువట్లు శ్రీవారు తమ అపూర్వ ఫర్మానా జారీచేయుచు, చిరకాలమునుండి క్రుంగుచున్న దీనప్రజలనుద్ధరించగలరని మిగుల ఆశతో ఎదురుచూచుచున్న, ౨౩ లక్షల ౩౦ వేల ౨౦౦ మంది ఆదిహిందువులు భక్తితో కరమోడ్చి ప్రార్థించుచున్నారు.

ఆదిహిందూ భవనము ౭_౭_౩౫ } "ఆదిహిందూ కేంద్ర సంఘము"

డాక్టరు మహమూదుల్లా

(హైదరాబాదులో ప్రచారము చేయదలచుట)

డాక్టరు మహమూదుల్లా ఎల్.ఎల్.డి గారు హైదరాబాదులో చీఫ్ జస్టిస్‌గానుండిన నవాబుసర్ ఇలియాసుజంగు బహదూరు గారి సమాధులు. వీరు ఇంగ్లండులో ఒకకమిటీని ఏర్పరచిరి. ఇట్టి కమిటీ తరపున కొందరు హిందూస్థానములో తిరిగి ప్రచారము చేయుచున్నారు. ఈ విధముగనే హైదరాబాదులో కూడ చేయదలంచుకొన్నారు.

తనపై తనకే విశ్వాసములేని శాసనసభ

బర్మా శాసనసభలో ఒక క్రొత్త తీర్మాన ప్రతిపాదనకు నోటీసు

బర్మా శాసనసభ ఆగస్టునెలలో సమావేశమగుచున్నది. మంత్రులపైనను అధ్యక్షునిపైనను పబ్లికు యొకానొక అవిశ్వాసతీర్మానములను చర్చించవలసి యుండును. ఇవి ఇట్లుండగా, బ్రామ్హోయోగారు అపూర్వమగు విశ్వాసరాహిత్య తీర్మానము తెచ్చిరి. శాసనసభకు తనపైనతనకే విశ్వాసములేదని ఆ తీర్మానము తెలుపుచున్నది. ఇట్టి తీర్మానము ముందుగానే పొందుట అనుమతి అవసరము గనుక అతనికిపం పబడినది.

చర్చపెట్టుటకంగీకరించిన తీర్మానములలో నొకటి చాలముఖ్యము. నియమోద్యోగ సమస్యను పాశ్చాత్య ప్రభుత్వమునకె మన ప్రభుత్వమును, చర్చబరచవలెనని కోరుచు, ధర్మాత్ములదయను వినియోగముల బ్రింగనుమ సవరి పెట్టుట పాడిగా దనిచెప్పుచున్నది.

హైస్కూయిగరు మాథ్యూ తాన్ గారి ఋణపరిష్కారబిల్లును బర్మాశాసనసభలో ప్రవేశపెట్టుటకనుమతినొసగిరి. ఈ బిల్లుప్రకారము ఋణతగాదాలను, కోర్టుకెక్కకుండ మధ్యవర్తి పంచాయతులమూలమున పరిష్కారముచేయు వీలు కల్పించబడుచున్నది.

ప్రకటన

మింజాసబు చన్నూరువరమ్మ కౌకె సత్యనారాయణరావు పట్టేదారు, మం॥ ఆలగడప, వ కాలవపల్లి:

మర్యాలం చ రమహాలేవరున్న ౧౩౪౮ ఫసలీ.

ఇందుమూలకముగ సమస్తజనులకు తెలియచేయడమేమనగా నాపేరటను, నాబావనైన చన్నూరు రామరంగరావు పేరటను పైగ్రామములలో భూములపట్టా జాయింట్‌గా యుండియున్నది. నా బావనైన రామరంగారావు నన్ను నష్టపరచవలయునను దురుద్దేశ్యము వెంట కల్పన ఋణములను చూపించి నాపట్టాభూములను, రహెన్, వ, బై. మొదలగునవి చేయుచున్నట్లును, చేయదలచినట్లును తెలియుచున్నది. కాబట్టి నాఅనుమతిలేనిది స్వాధీనపరచుకొన్న గిర్విదార్లుకాని, లేక కొన్నవారలుకాని నష్టపడుదురని ఇందుమూలకముగ హెచ్చరించుచున్నాను. సదరుఆస్తి నాపేర పట్టాపుండటమేకాక హైకోర్టు మొదలగుమహాక్కమాల లో దావాలు జరుగుచున్నవి. కాబట్టి మాబావగారియొక్క దుర్బోధనలకు లోబడి ఆస్తిని తమ ఋణములక్రింద గిర్వికాని, లేక విక్రయముకాని చేసుకొన్నవారలు నష్టపడకుందురని ఇందుమూలకముగ తెలియచేయుచున్నాను. ఇంతకుపూర్వము, రహెన్ మొదలగునవి జరుగుతీరుకు అట్టిబాధ్యత నాయందుండబోదు. కావున వారలపైన క్రిమినలుగు చర్యజరుపబడును. కాబట్టి ఋణదాతలు అతనినుండియే, తమఋణములను తీర్చుకొన బాధ్యులైయున్నారు.

ఇట్లు
చన్నూరు వరమ్మ

వారల మోటారులు ఢీకొనుట

గొప్పగాయములగుట

౧ ఆదివారమునాడు రాత్రి రమారమి ౧౧ గంటలవేళ పెద్ద రోడ్డుయొక్క సదరు మూల తెలియం తాళీయాతుక వారి వద్ద మోటారులు ఒక దానితో ఒకటి ఢీకొనినవి. అప్పుడు చాలమంది గాయపడిరి. ఒక మోటారుకారు ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసరగు డాక్టరు గారు మోటారు నడిపించుచుండిరి. వారివెంట జర్మని స్త్రీలు, వారి భార్య. రెండవవారు గాయపడిరి. ప్రొఫెసరు భార్యకు తలకు దెబ్బలు తాకినవి. ప్రొఫెసరుగారికి తలకు గొప్పదెబ్బ తగిలినది. ఉస్మానియా ఆస్పత్రికి పంపబడిరి. పోలీసు అమీను గారు డాక్టరు సంగతు అడుగగా తనశరీరము బాగులేదనియు మోటరు జరుగకుండ ఆపుటకు వీలుకాలేదనియు జవాబిచ్చిరి. రెండవ మోటారులో సయ్యదు గారు ఉండిరి. వారికి దెబ్బలు తగులుట వలన వారు ఉస్మానియా ఆస్పత్రిలో చేరి కట్టు కట్టుకొని స్వగృహమునకు వెళ్లిరి. మోటరుపైన పోలీసు వారిచే విచారణ జరుపబడినది. వాటి ఫోటోలు కూడ తీసుకొనబడినవి.

కాళీయైన న్యాయమూర్తిపదవి

న్యాయవాది సంఘము వారి సూచన

తెలంగాణా వారు న్యాయవాది సంఘమువారు గావించిన యొక తీర్మానమును, అసంఘ కార్యదర్శి గారు ప్రభుత్వ సభా సభ్యులకును, తెలంగాణా న్యాయస్థాన శాఖదర్శికిని మరియు ముఖ్య న్యాయస్థాన కార్యదర్శికిని తెలియజేసిరి. అతీర్మానమిట్లున్నది.—

ప్రభుత్వమువారు వకీళ్లవాక్కుల పైగు ముందుగా ఇప్పుడు తెలివికలవకీళ్లను ముఖ్యన్యాయస్థాన సభ్యులుగా చేర్చుకొనిరి. నాలుగు పాత్ర విధమైన సమయములు తలపెంచి వకీళ్ల వాక్కులను గురించి వివిధమైన వర్చయు జరుగుచున్నది. ఇప్పుడు నవాబు సిద్ధిఖుయా జంగు బహాదరుగారి స్థానము ఖాళీగానున్నది. కాబట్టి యీసందర్భమున ప్రభుత్వసభా సభ్యులు వకీళ్ల వాక్కులను గురించి ఆలోచించవలయును.

వైద్యకళాశాల విద్యార్థుల దరఖాస్తుయెడ సానుభూతి

౧ వహారతేదిన వారు ఉస్మానియా వైద్యకళాశాలయొక్క ఎం. బి. బి. ఎస్ తరగతి విద్యార్థులు (విక్టోరియా) గాలగుడాక్టరు హైదరాబాదు గారి వద్ద హిందూస్థానములో విధశాలలలో సంవత్సరమునకు రెండుసార్లు పరీక్ష జరుగుచున్నట్లు ఇక్కడ కూడ జరుగవలయునని దరఖాస్తు పెట్టుకొనిరి. ఇక్కడ కూడ పెండిట ఈవిధముగ చేయుండెను. కాని ఒక సంవత్సరమైనతరువాత మార్పుచేసిరి. ప్రిన్సిపాలుగారు విద్యార్థుల విషయమై సానుభూతిగ వారి దరఖాస్తును పంపిరి.

జీతముతో సెలవుకు కాలనిర్ణయము

సర్కారీ ఉద్యోగస్థుల పుద్యోగముల గురించిన భానునుయొక్క నిర్ణయము ఎవరైనను ఉద్యోగస్థుడు సంవత్సరమునకు ఎన్ని దినములు జీతముతో సహా సెలవునకు హక్కు దారుడు అనువిషయమును గురించి నియమములుండుట మంచిదని ఆదాయశాఖనుండి విజ్ఞప్తి చేయుటవలన ౧౧ అమరాదు నాడు ప్రభుత్వసభవారు ఈక్రిందివిధముగ తీర్మానము చేసిరి:—

ఉద్యోగస్థుడైనను ౧౦ దినములు సంవత్సరములో హాజరుకాకయుండవచ్చును. అట్టివారు రోగముకలనరకపోయినచో పైఅధికారులు ఎక్కువ చేయవచ్చును.

ఉన్నతన్యాయస్థానసభ్యుని ఉద్యోగపరిమితి హెచ్చింపు

ముఖ్యన్యాయస్థానసభ్యులగు నవాబు ముహమ్మదు యార్ జంగుబహాదరుగారి ఉద్యోగములో రెండుసంవత్సరములు ఎక్కువ చేయబడెను.

నవాబు మోజంజా బహాదురుగారు

కర్నల్ నవాబు మోజంజా బహాదురుగారు విలోఫర్ షరహాతో బెగంగారితో సహా గతశనివారం బొంబాయిలో ఓడ లోదిగిరి. ౧౦జూలై నాడు బొంబాయినుండి లేచి ౧౧జూలైకి హైద్రాబాదు చేరగలరు.

నగరమునం దహింసా ప్రచారము

రా౬-౭-౩౫ నుండి ౧౦-౭-౩౫వరకును, జీవరక్షా జ్ఞాన ప్రచారకమండలి వారిదిగువ స్థానములలో వ్యాఖ్యానసభలను, నగరసంకీర్తనమును, మ్యాజిక్‌లాంతరు ప్రదర్శనమును గావించిరి.

౧ గౌలీగూడా ౨. పూతలీబౌలి ౩. గోషామహల్ ౪. ౫. బాడీగూడా ౬. నాంపల్లి ౭. ౮. ౯. ౧౦. ఆనందబజారు ౧౧. సికిందరాబాదు ౧౨. బేగంబజారు ౧౩. ౧౪. గొల్లగూడా ౧౫. ౧౬. మల్లేపల్లిలో అహింసోపన్యాసములు జరిగెను.

౩౦-౭-౩౫న, కంపూబాను, ఆంధ్రబాలభారతి వినయముచూపిన జ్ఞానమందిరమునకు మ్యాజిక్‌లాంతరు చూపించుచు, మూగజీవులను రక్షించుడని బోధించిరి. సుమారువేయి పెద్దలు ఉండిరి. గతవత్సర మిత్రామము లోమండలివారు బోధనలవలన ప్రతియేట అమ్మవారి పూజలలో పశుబలులు చాలావరకు తగ్గెను. ఈ ప్రబోధమువలన మూఢాచారుల మనస్సులందు గొప్పపరివర్తన గలిగెనని అచ్చటి విద్యార్థులు యువకులు భావించుచున్నారు.

నాంపల్లి రైల్వేస్టేషన్ పునర్నిర్మాణము

నాంపల్లిరైల్వేస్టేషన్ నిర్మాణముకొరకు రూ రాలక్ష లక్షలు ఆమోదించబడినవి

ఉద్యోగవిషయములు

మౌల్వీ అబ్దుల్ మాజిద్ సాహెబు ముత్తసిబ్ గారు ఉపకారిణి ముఫ్తీ సహాయ మౌల్వీగా నియమింపబడిరి. వీరు కలంసూరి ముత్తసిబ్‌గా పని చేయుచున్నారు.

నిజామాబాదుజిల్లా న్యాయాధికారులగు మౌల్వీ అబ్బాసుహుసేన్ ఖాన్ గారు ఉపకారవేతనము పొందుటచే ఉద్యోగమును ౧౬వ తేదీ నుండి విరమింపగలరు. మహారాజా బహాదరుగారి ఆజ్ఞవలన ఆసిఫాబాదుజిల్లా న్యాయాధికారులగు మీర్ హుమాయూను బహాదరుసాహెబుగారు యీస్థానమునకు పంపబడుచున్నారు.

గోలకొండ పత్రిక

శ్రీయువనామ సం॥ ఆషాఢ శు॥ ౧౦

గురువారము

ఆర్య, సనాతన శాస్త్రార్థము.

వివేకవర్ధని మైదానములో అంతకుపూర్వము బుధవారమునాడు ప్రారంభించబడి పోయిన ఆదివారమునాటితో ముగించబడిన ఆర్య, సనాతన శాస్త్రార్థములు నాశించినదేదియు ప్రశంసనీయమైనది లేను. ఈశాస్త్రార్థమును తలపెట్టినప్పుడు ముందుగనే కొందరు వివేకులగు పెద్దలు, అనుభవముతో, యిటువంటి శాస్త్రార్థములను జరిపి ప్రయోజనమేమియు లేదనియు, దానిని మానుకొనుటయే మంచిదనియు తమ అభిప్రాయమును స్పష్టముచేసినట్లు వినుచున్నాము. ఇది నిజమైనచో, వారికి యీశాస్త్రార్థము యొక్క అత్యంతికరమైన ముగింపుచే ఆశ్చర్యమేమియు కలుగజాలదు.

ఇదేసంచికలో స్థలాంతరమున ప్రకటింపబడినటువంటి విజ్ఞప్తిలో బాజీకృష్ణారావుగారు చెప్పినట్లు యిటువంటి శాస్త్రార్థములలో ఉభయపక్షములును యేదోవిధముగ విజిగీషువులగుటకే యత్నించుచుందురు. జ్ఞానచాల అప్రధానముగును. దీనిలో యెదుటివానిగొంతుకంటె తనగొంతును పెద్దదిచేయుట, హేళనవాక్యములతో ఎదుటవానిని కలవరపరచుట, తర్జనలు, భర్జనలు— మొదలగునవన్నియు యిట్టివాదములలో యిరుపక్షముల వారును జయమునకు అవలంబించు ఉపాయములే. సామాన్యజనసమాజము యొక్క సగౌరవముగా చూచుటకు ఉపాయములలో దేనినైనను, కొన్నిటినైనను, అన్నిటినైనను అవలంబించుటకు వాదప్రతివాదులకు మనః[illegible] యొక్కను. కాబట్టియే సత్యాన్వేషకులు యిట్టి మార్గమును ప్రశంసించరు.

ఆర్యసమాజమతము యొక్కయు, సనాతన మతముకబడు దాని యొక్కయు, గుణాగుణములను ప్రజలు తెలిసికొని, వారు సత్యమును నిర్ణయించుకొనవలెనని ఉద్దేశ్యమైనచో, ఆర్యసమాజీయులును, సనాతనపక్షమువారును నిష్పక్షముగా ప్రచురింపక [illegible] వాగ్వాదములకు ప్రచురించు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] అంతర్గత జ్ఞానమే ప్రశంసనీయమైనది.

[illegible] ఆర్యసమాజమతము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] సనాతన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కలుగునని [illegible] [illegible] [illegible] [illegible] శాస్త్రార్థములు [illegible] యున్ననేగాక జరిగినశాస్త్రార్థములలో యిట్టివనసాప

ముసు కల్గించగల అగౌరవచర్యలు కొన్ని జరిగియుండెనని తెలియుచున్నది. కాని రెండుపక్షములవారును యెట్టిమనస్తాపముగాని లేకుండపోయియుండిరేని సంతోషము.

ఆర్యసమాజమతము వేదములను విశ్వసించునదే. సనాతనమతమున్ను వేదములను విశ్వసించునదే. ఈరెండుపక్షములవారును హిందూమతమునకు దానిలో చేరినవారమనియే తలచుదురు. అయినప్పుడు ఒకపక్షమువారు యింకొకపక్షమువారికి కోపము, ఉద్రేకము కల్గించునట్టి మార్గములజోలికిపోక తమతమ మతములను ప్రశాంతముగా ప్రచారముచేసికొనుట హిందూమతమునకు గౌరవము అగునుకాని యిన్నటి శాస్త్రార్థములోజరిగినట్లు జరుగుట ప్రత్యేకముగ సనాతనులకుగాని, ప్రత్యేకముగ ఆర్యసమాజీయులకుగానికాక యీరెండుపక్షములలో చేరని వారినికూడ కలుపుకొని మొత్తము హిందూమతమునకు అయోగ్యము అని పెద్దలఅభిప్రాయము. ప్రభుత్వాధికారులు ప్రజలహక్కులను భంగపరచునట్లు సభలన్నిటిని నిషేధించుచుండజాలరు. వారు నిషేధించుటయు కోరదగినది కాదు. కాని మనకు హక్కున్నది, ప్రభుత్వమువారి ఆటంకములేదు అని, యోగ్యతాయోగ్యతల నరయక, యిష్టమువచ్చినట్లు మనసంఘమునకు ప్రయోజనకరము కాక మనస్తాపమునకు కారణమగునట్టియు, మన మతముయొక్క ప్రతిష్ఠకు కళంకమగునట్టియు వాదప్రతివాదసభలను జరుపుట [illegible] ము కాదు.

ఆయుర్వేదవిద్యకు పర్యాట్లు

